# విధి బలీయం

మూలం: **మాథ్యూ ఆర్నాల్డ్**

అనువాదం: **ఆర్. సూర్యనారాయణ**

[పరిచయం: అవి టార్ టారులకూ, పర్షియనులకూ, ఘోర యుద్ధాలు జరిగే రోజులు. ఇరుగు పొరుగు దేశాలు, కొకిరి కాలుగా పోరాడడంవల్ల అనేక సంవత్సరాలు జరిగాయి ఆ యుద్ధాలు. అలాంటి యుద్ధాల్లో ఒకసారి యుద్ధం, పర్షియాలోని ఆక్సను నదీ తీరంలో జరిగింది. ఆ సందర్భంలో జరిగిన ఒక విచిత్ర సంఘటనే యిందలి యితివృత్తం]

తెలతెలవారుతోంది. సూర్యకాంతి ఇంకా పూర్తిగా రాలేదు. ఆక్సునుంచి పొగమంచు బయలుదేరి, బయలంతా అలముకుంటోంది. టార్ టార్ శిబిరాలింకా నిశ్శబ్దంగానే, నిద్రలో మునిగి ఉన్నాయి.

ఒక్క శిబిరంలో మాత్రం నిశ్శబ్దం లేదు. ఆ శిబిరం మిగిలినవాటికంటె కొంచెం—విలువగా ఉన్నట్టు కన్పిస్తుంది. లోపల పట్టు పరుపులపై ఒక యువకుడు, యిటూ అటూ అశాంతిగా దొర్లుతున్నాడు. ఉషః కాంతులు క్రమంగా ఆ శిబిరంలోకి తొంగిచూడ్డంతో, అతడు లేచి, దుస్తులు వేసుకుని, కృపాణాన్ని అమర్చి, శిరోవేష్టం కూడా ధరించి శిబిరం వదలి వెళ్ళుతున్నాడు.

నల్లటి శిబిరాల గుంపుల్లోంచి అతడు పోతున్నాడు. ఆ యిసుక తిప్పలమీద ఆ శిబిరాలు తుమ్మెద గుంపుల్లా, విచిత్రంగా కన్పిస్తున్నాయి. ఇప్పుడంటే ఆ ప్రదేశమంతా యిసుక తిప్పగా ఉంది కాని, గ్రీష్మ భానుడు; పామీరు శిలలోత్తుంగ శిఖరాలను కరిగించినప్పుడు, ఆక్సునది వరదలతో దీన్నంతా ముంచేస్తుంది.

ఆ శిబిరాల మధ్యనుంచి, ఆ పల్లంలోంచి నడచి అతడు నదీ తీరానికి కొంచెం అవతలగా ఉన్న ఓ దిబ్బ దగ్గరికి వచ్చాడు. ఆ దిబ్బ మీద ఎత్తుగా పెద్ద శిబిరం ఒకటి నిర్మించబడి ఉంది. పైకి చూస్తేనే అది రాజలాంఛనాలతో ఒప్పుతూ ఉంది.

ఆ యువకుడు నిశ్చయంగా మెట్లు ఎక్కి, ఆ శిబిరం ప్రవేశించి, గుమ్మంలోనుంచి లోపలికి చూస్తున్నాడు. గాజు దీపాల్లోని దీపం యింకా మినుకు మినుకు మంటూనే ఉంది. శిబిరానికి మూలగా ఓ పక్కను పట్టుపరుపులు, విలువైన దుప్పట్లమీద, ఉన్ని కంబళ్ళలోనూ, దిగ్గులలోనూ ఒక ముసలివీరుడు నిద్రపోతున్నాడు. ఒక్క క్షణంపాటు పరికించి ఆ యువకుడు, గుమ్మం దగ్గరినుంచి పరచబడి ఉన్న మెత్తటి తివాసీల మీదనుంచి మెల్లగా నడిచి, ఆ శయ్యను సమీపిస్తున్నాడు. అడుగుల సవ్వడి కూడా అంత ఎక్కువగా లేదు.

అయినా ముసలి నిద్రలోఉన్న ఆ వీరుడు చటుక్కున లేచి మోచేతి పై ఆనుతూ, పక్కనే బల్లమీద ఉన్న ఖడ్గంవేపు చెయ్యి జాపుతూ,

"ఎవరది? యేమిటీ విశేషాలు? యే అలజడైనా...." అప్పటికే ఆ యువకుడు మంచం దగ్గరికి వచ్చి, ఆయన్ని తడుతూ,

"నేనే, పిరాన్ విజా! సొహరాబుని. విశేషాలేం లేవు. పర్షియను లింకా నిద్రైనా లేవలేదు. యిప్పుడే తెల్లవారుతోంది."

అది విని పిరాన్ విజా సరిగా కూచుంటూ,

"సువ్వా సొహరాబ్! రా, కూర్చో! యింత ప్రొద్దున్నే యిలా వచ్చావేం నాయనా?"

"ఏం చేయను పిరాన్ విజా? రాత్రి ఒక్క క్షణమైనా కన్ను మూతపడలేదు. ఏదో అశాంతి అనుభవించాను. తెల్లవారుతూండగానే మీ దగ్గరికి వచ్చాను."

"ఏం? ఏమైనా అస్వస్థతగా ఉందా?"

"ఊహుం! కాని, యేదో దిగులు ఎప్పుడూ వెంటాడుతూనే ఉంటోంది."

"అయితే, మానసికంగా బాధపడుతున్నావా? యే విషయం నాయనా? నాకు చెప్పితే, చేతనైన సహాయం......."

"అందుకే యిప్పుడు వచ్చాను నేనాన్! అఫ్రాసియాబ్‌లో ఉండగా, మహారాజు చెప్పారు, కావలిస్తే సలహాలకు మీ దగ్గరకు రమ్మని. మీరుకూడా నన్ను కుమారుడిలా...."

"దానికేం గాని సొహరాబ్! అసలు నివయ్యా, నీ హృదయాన్ని ఆరాటపరుస్తున్న దాన్ని గురించి చెప్పావు కాదు."

"అదే చెపుతున్నాను. పిరాన్ విజా! మీకూ తెలుసుగా, నేను అజర్ బెయిజాన్ నుంచి రావడం, టార్ టార్ ధ్వజం క్రింద, అఫ్రాసియాబ్, నేనతోబాటు అనేక యుద్ధాల్లో పాల్గొనడం......."

"అవును. ఆ యుద్ధాల్లో పిన్న వయస్సులోనే, మహావీరుల సాహసాలు చూపించడం నాకు తెలియదా? అందుకనే నిన్ను టార్ టారులంతగా ప్రేమిస్తారు. ఈ యుద్ధాలు ముగియగానే, మాతోబాటే ఉండిపోతావని కూడా మా ఉద్దేశ్యం!"

"నా ఉద్దేశ్యం అదికాదు నేనాన్! ఇన్ని యుద్ధాలు చేస్తున్నా, నా హృదయం మాత్రం ఒకే ఒక వ్యక్తికోసం, ఎదురుచూస్తోంది."

"ఎవరది సొహరాబ్?"

"ఇంకెవరు పిరాన్ విజా? రుస్తుం—నా తండ్రి రుస్తుంను కలుసుకోవాలని హృదయం ఎంతో తహ తహ లాడిపోతోంది. ఎప్పుడో ఏదో ఒక యుద్ధరంగంలో ఆయన తన గౌరవప్రశస్త్యులకు యేమాత్రం తీసిపోని తన కుమారుణ్ణి తప్పక కలుసుకుంటాడని నా నమ్మకం! ఆ సుముహూర్తంకోసం యెదురు చూస్తూ, దేశదేశాలూ వెదుకుతున్నాను."

"అవును నాయనా! పితృసందర్శనాపేక్ష అంత తీవ్రమైనదే! కాని, ఆ రుస్తుం ఇప్పుడు యుద్ధాలు మానుకుని, సయిస్తాన్ వెళ్ళిపోయి తన ముసలి తండ్రి సేవలో కాలం గడుపుతున్నాడని విన్నాను. అక్కడికి పోయి...."

"నా తండ్రి రుస్తుం యుద్ధ విముఖుడయ్యాడా?"

"అవునట! మునుపటిరీతిగా, ప్రతి యుద్ధంలోనూ రుస్తుం రావడంలేదు. బహుశః వృద్ధాప్యంవల్ల పరాక్రమం జంకిందో? లేక పర్షియా రాజులతో యేదైనా తగాదాలు వచ్చాయో?"

"అయితే, యింతకాలంనుంచి నేను చేస్తున్న ప్రయత్నాలు, విఫలాలా? కాదు

### పిడత విరగడ

ఒక కబ్బుల్లో దేశాలన్నీ తిరిగి ఒకే సంగతి పదిసార్లు చెప్పే ఒక ఆసామీ ఏవేవో చెప్తూ యిలా అన్నాడు:

"నేను చెప్పేది మీరు నమ్మితే నమ్మండి. లేకపోతే లేదు. ఇరాకీ ఆ ప్రాంతంలో కొందరు ఫకీర్లు గాలిలో ఒక త్రాడు వేసి దానిపై ఎక్కి ఆ కాశంలో అలా మాయమై పోతారు."

ఒకడు ఆవులిస్తూ యిలా అన్నాడు:

"సరేగానీ ఆ తమాషా నువ్వూ చేస్తే బాగుండును."

పిరాన్‌విజా! రుస్తుం యుద్ధ నిపుణుడు దైవశక్తి కాదు. అంతేకాదు, యిప్పుడీ శత్రు పర్షియను సైన్యంలో కూడా ఉంటాడని నా కెందుకో గాఢ విశ్వాసం కలుగుతోంది."

"మరి యిప్పుడేం చేద్దామని."

"అదే చెప్తున్నా. యీ నాటికి ఉభయ సైన్యాలకీ విశ్రాంతి నివ్వండి. కాని, పర్షియనుల్లో ఘనగాడైన వీరునితో, ద్వంద్వ యుద్ధానికి నేను సవాలు చేస్తాను. నా యీ ఒక్క కోరికా......"

"ఏమిటి సొహ్రాబ్? ద్వంద్వ యుద్ధమా? ఎందుకు?"

"అవును సేనానీ! నా తండ్రిని కలుసుకో డానికి అదొక్కటే నాకు తోచిన మార్గం."

"నాయనా సొహ్రాబ్! నీ హృదయం ఎంత అశాంతిగా ఉందో యేమో! తండ్రిని కలుసు కోడానికి యుద్ధమా మార్గము? ఇంత కాలం వెతికి వెతికి, చివరికి ఆ తండ్రికి రక్తసిక్తాంగు డైన కుమారుణ్ణి యిస్తావా? వద్దు. ఇంకే శాంతి మార్గాలనైనా అన్వేషించు. జరుగు తున్న యుద్ధాలు చాలక నా, ద్వంద్వ యుద్ధం?"

"లేదు పిరాన్‌విజా! సంకుల సమర ఫలి తాలు అస్పష్టాలు. యెందరో, యెందరో యెవరెవ్వరిని ఎందరో మరణిస్తారు. ఎవరికి లెక్క? కాని ద్వంద్వయుద్ధ ఖ్యాతి జ[illegible]. ఇందులో గెలిచినా, రుస్తుం అప్పుక తెలుసుకుంటాడు. లేదా, నేనే గోడనా ఉండను. తండ్రి లేడు, కొడుకూ ఉండడు. మృత్యుదేవతకు వావి వరుస లుండవుగా సేనానీ!"

"కాని సొహ్రాబ్! నీ యీ ప్రయత్నా నికి నా మనస్సు అంగీకరించడంలేదు. ఇందులో నీకు ప్రమాదాన్నో, మరణాన్నో శంకిస్తోంది నా హృదయం. వద్దు. యీ ప్రయత్నం మాను."

"అయితే, నా తండ్రిని కలుసుకునే మార్గం యింకేం......"

"అది కాదు నాయనా! నీ తండ్రిని వెదక వద్దనడం లేదు. కాని ఈ మార్గంలో కాకుండా యింకే మార్గమైనా చూడమంటున్నాను. ఇక్కడనుంచి నిన్ను యే అపాయం లేకుండా, నీ జన్మభూమికి పంపాలనే నా కోరిక. ఇది కాక యింకేమార్గం లేదా?

"ఎప్పుడూ ముఖమైనా చూడని వీరుణ్ణి కలుసుకోడానికి వీరోచితమైన మార్గం నాకు యింకేం కనిపించడం లేదు. అంచేత......"

"అవును సింహకిశోరాన్ని ఎవరాపగలరు? అలాగైతే సొహ్రాబ్! నీ యిష్టప్రకారమే కానియ్యి."

## 2

ఆ వార్త యిరుపక్షాలవారికీ కూడా ఆశ్చర్యం కలిగించింది. అది విని టూర్‌టూరు లెంతో సంతోషించారు. శశిర ఋతు ప్రభా తంలో పచ్చపొలాల్లోని పసిడికంకుల పంటమీద తుసార బిందువులు, వెండిలా మెరుస్తోంటే, మెల్లగా వీచే పిల్లగాలికి ఆ పంట చేనంతా ఒక అవ్యక్తమైన ఆనందంతో ఊగిపోయి నట్టు టూర్‌టూర్ హృదయాలు ఊగి పోయాయి. కాని పర్షియనులుమాత్రం. యీ వార్త విన్న తర్వాత, హిందూకుష్ పర్వ తాలను దాటుతున్న కాబూలు యాత్రికుల్లా ఉన్నారు. అంబర చుంబిత శీతల శృంగా లైన ఆ పర్వతాలను దాటుతూ, ఆ యాత్రి కులు, దారిలో అక్కడక్కడ పడిపోయిన కొంగ శవాలను చూసుకుంటూ, ఎముకల్ని కొరికివేసే ఆ చలికి గొంతుకు ఎండిపోతే, మల్బరీపళ్ళతో తడి చేసుకుంటూ, యెప్పుడు యేది కాలిమీద పడుతుందో అనే భయంతో ఊపిరి బిగబట్టి, ఒకే వంసలో పోతోంటే వారిలో ద్యోతకమయే ఒక అవ్యక్త భీతా వహమే ఆ వార్త విన్న పర్షియనుల్లో కను పిస్తోంది.

ఆ సన్నయన్ స్కంధావారంలోనే ఒక శిబిరంలో సమావేశం అయ్యారు. ఫరూక్ సైన్యాధిపతి, ఉపసైన్య నాయకుడు రాజ మాతులుడు అయిన పిరాబరజ్, యితర సహోద్యోగులు, గుదరజు, జోరా మొద లయినవారు. అంతా కూర్చున్నాక గుదరజ్ అన్నాడు: "యిప్పుడు మన మీ సవాలు అంగీ కరించకపోతే, అవమానంతో చచ్చిపోవలసి వస్తుంది."


"కాని మనలో, యీ యువక వీరుణ్ణి ఎదుర్కొనే సాహసవంతుడు లేడు కదా మరి...." అని సందేహించాడు, ఫరూక్.

"అతడేం సామాన్యుడు కాదు; సింహ పరాక్రముడు; తటిత్తిల వేగుడు. ఇంచు మించు మన రుస్తుంకు సమానమైన వాడు" అని పిరాబరజ్ దాన్ని సమర్థించాడు. యేం చెయ్యడమా అని అంతా తీవ్రంగా ఆలో చిస్తున్నారు. కొంతసేపయినతర్వాత గుద రజ్ అన్నాడు:

"రుస్తుం నిన్న రాత్రే వచ్చినట్లు విన్నాను కాని, ఎందుకో అంత ఉత్సాహంగా లేక. శిబిరాన్ని దూరంగా ఎక్కడో వేయించు కున్నాట్ట! నేను ఆయన దగ్గరికి వెళ్ళి, యీ టూర్‌టూర్ ప్రతిజ్ఞ, యీ యువకుని సాహస విక్రమాలు వేనోళ్ళ పొగడి, ఎలాగైనా అతని యీ సవాలు అంగీకరించి, మన తరఫున యుద్ధం చేసేటట్లు ఒప్పిస్తాను. యీలోగా ఫరూక్! నువ్వు వెళ్ళి టూర్‌టూర్‌ల సవాలుకు మన అంగీకారం తెలియజెయ్యి" అని గుద రజ్ వేగంగా, ఆత్రంగా ఉన్న సైనిక నికరం మధ్యనుంచి పోయి పోయి, రుస్తుం శిబిరం చేరుకున్నాడు.

చుట్టూ ఉన్న చిన్న చిన్న ఎర్రటి శిబిరాల మధ్య రుస్తుం శిబిరం ఎత్తుగా ప్రకాశిస్తోంది. అవన్నీ అతని అనుచరుల గుడారాలు. గుద రజ్ ఆ శిబిరంలోకి పోయి గుమ్మంముందు నుంచుని చూస్తున్నాడు.

రుస్తుం అప్పుడే ఫలహారం పూర్తిచేశాడు కాబోలు, యింకా అతని ముందున్న బల్ల చుట్టూ, అన్ని పాత్రలూ, పదార్థాలు పరిచబడే ఉన్నాయి. ఒక పక్క కమ్మగా వేయించిన గొర్రె మాంసం; యింకోపక్క రొట్టె ముక్కలు, దాని ప్రక్కనే నల్లచర్మంతో, ఎర్రటి పుచ్చకాయ ముక్కలు—యివన్నీ యింకా ఆ బల్లమీదే ఉన్నాయి. రుస్తుం మాత్రం, ఒక పిట్టను చేతిమీద ఆడిస్తూ, యేదో ఒకవిధమైన అశాంతితో ఉన్నట్లు, ముఖభంగిమలు మారుస్తున్నాడు. గుమ్మం దగ్గర హఠాత్తుగా అయిన శబ్దానికి తల యెత్తి, గుదరజ్‌ని చూసి, పిట్టను అవతలికి విసిరి, ద్వారందగ్గిరికి వెళ్ళి అతణ్ణి రెండు చేతు లతోనూ పట్టుకుని, "సుస్వాగతం గుదరజ్! యీ వేళకు యింతకన్నా మంచి దృశ్యాన్ని



మ్యూజియమ్ థియేటర్ (మద్రాసు)

ఫోటో:
శ్రీ పి. యస్. గోపాల్

చూడలేదు. దేనికైనా విశేషం ఉండాలి గదా! ముందు మా మ్మని కొంచెం ఫలహారం స్వీకరించు" అని ఆహ్వానించాడు. కాని గుదార్జ్ మాత్రం నుంచునే సమాధానం చెప్పాడు.

"ఇప్పుడు కాదు, యీ విందు వినోదాలు, వాటికి వేరే సమయం వస్తుంది. ఇప్పుడు యింకో అత్యవసర కార్యంమీద వచ్చాను. యీ వేళ టార్టార్ సవాలు విని మన సైన్యం అంతా దిగ్భ్రమ చెందాయి."

"ఏమిటది."

"వాళ్ళ వీరుడు—అతని పేరు బహుశః నీకు తెలిసే ఉంటుంది. సొహరాబ్—అతనితో ద్వంద్వయుద్ధం చేయడానికి మన వస్తాదులలో ఎవరైనా సిద్ధంకమ్మని."

"అయితే నా కేం సంబంధం?"

"అది కాదు రుస్తుం. సింహబలుడు, సొహ్రాబ్ వంటి కదలికలు గలవాడు అట్లాటి వానితో ఢీకొనడానికి మన సైన్యంలో కొందరు అసమర్థులు, కొందరు వృద్ధులూను. అందుకని మా అందరి ఆశలు నీ మీదే...."

"ఏం మాట లివి గుదార్జ్! యిరాన్ వీరులంతా వృద్ధులైతే, నేను మరింత వృద్ధుడను. యువకులంతా అసమర్థులైతే ఆ తప్పు మహారాజుది. యువకుడైన మన మహారాజు ఖైఖుస్రూకి అంతా యువకులే కావాలిగా? వృద్ధవీరుల నందరినీ సాగనంపుతారు. యీ ముసలి రుస్తుం కూడా అలాంటివాడేగా! అందుచేత ఆ యువకులే యీ సవాలు నెదుర్కొంటారు నా కెందుకు?

"అది జరగదు రుస్తుం. ఆ యువకుని కీర్తి దిగ్దిగంతాలు వ్యాపించింది. అతని పేరు వింటేనే మన సైన్యాలకు హడలు పుడుతుంది. ఎంత యువకులైతే నేం?"

"అంత వీరుడా? నాకే కనక, నిన్న పోయినరాలు, అబల అయిన ఆ కూతురు పుట్టకుండా ఓ కొడుకు పుట్టే యింత పేరు ప్రతిష్ఠలలో యుద్ధం చేస్తోంటే ఎంత బాగుండేది? నే నింక తలనెరసిన నా తండ్రి సేవలో, నా సంపాదన అనుభవిస్తూ నిశ్చింతగా కాలం గడిపేవాణ్ణి. పాపం! నా తండ్రికూడా వృద్ధాప్యంలో నిస్సహాయుడై, దురాక్రమణదారుల దౌర్జన్యానికి లోనయి, కష్టపడుతున్నాడు. నే నాయనను, నా యశఃవిభవంతో గౌరవించి కల్పించి కత్తులు కటారులు, మూల పెట్టి, హాయిగా ప్రశాంత జీవనం గడిపేవాణ్ణి. అప్పుడింక విశ్రాంతిని కోరుతున్న యీ రాజ లోకం అంతా నశించిపోతున్నా తిరిగి చెప్పే వాణ్ణి కాదు. అయినా నీ కెందుకు యీ గొడవ?"

"అయితే రుస్తుం, మనలో మొనగాణ్ణి కనిపెట్టడానికి టార్టార్లు సవాలు చేశారు. అందుకని అన్నివిధాల ఆలోచించి, బహుశః ఆ యువకుడు వెదుకుతున్న మహావీరుడివి నీవే. అయినాకూడా నీ ముఖం దాచుకుంటావా? ప్రజలు ఏమనుకుంటారని?" ముసలి రాజుకి మరే రుస్తుం తన ఖ్యాతిని దాచుకుంటున్నాడు, అది ఎక్కడైనా పోతుందో అని, యువకుడైన సొహరాబ్‌తో యుద్ధం చెయ్యడానికి జంకుతున్నాడు—అని అనుకోరూ?"

"ఏం మాట లివి గుదార్జ్!" రుస్తుం కొంచెం అభిమానంతో అన్నాడు. "నా కు యింకోటి ఎక్కువైతే నేం తగ్గితే నేం? నేను ప్రఖ్యాతులు కలిగినా, అఖ్యాతిని గాంచినా, వృద్ధుడనయి నశించిపోయినా, అంతా ఒకటేగా? అయినా, విశ్వవిఖ్యాతుణ్ణయిన

ఎందుకు ఘనకార్యాలు చేయడం అని! భళేభళే! నువ్వే చూద్దువుగాని రుస్తుం తన ఖ్యాతిని కాచుకుంటున్నాడో లేదో....”

“అదీ అలా ఉండాలి రుస్తుం వీరలక్షణం. నాకు చాలా సంతోషంగా ఉంది. యీ వార్త మన నాయకునికి తెలియబరచాలి” అని వేగంగాపోబోతున్న గుదరజ్‌నుపిలిచి రుస్తుం

“ఒక్కమాట! అజ్ఞాతంగా మాత్రమే యీ యుద్ధంచేస్తాను. అంటే, నా వ్యక్తిగత చిహ్నాలేవీ, నా ఆయుధాలమీద ఉండవు. ప్రజ అంతా 'అంతటి రుస్తుం సామాన్య యువకుడితో యుద్ధం చేశాడా,' అని ఎందుకనుకోవాలి?”

“అలాగే రుస్తుం. నీ యిష్టప్రకారం చెయ్యి.” అని గుదరజ్ భయ, సంతోషాలు రెండూ మేళవింపగా, త్వరత్వరగా పోయాడు, తన సేనానాయకునిదగ్గరికి. రుస్తుం అంగీకరించినందుకు సంతోషం; అతని ఆగ్రహానికి భయం వేశాయి.

గుదరజ్ అలా వెళ్ళగానే రుస్తుం ఒక్కసారి ఆసనంమీద కూర్చుని, ఆలోచించాడు. తన పరివారానికి యీ విషయం అంతా చెప్పి, తానూ సన్నద్ధుడు కాజొచ్చాడు. అతడు తీసుకున్న ఆయుధాలన్నీ సామాన్యంగానే ఉన్నాయి, అతని డాలుమీదకూడా, ఏ చిహ్నమూ లేదు. దుస్తులుకూడా అంత ఆడంబరంగా లేవు. అతను ధరించినవాటిల్లో కల్లా అత్యమూల్యమైంది ఆ శిరోవేష్టం. సువర్ణమయమై రత్నఖచితమైన ఆ శిరోవేష్టంపై, ఎర్రటి పొడుగాటి తురాయి, ఊగులాడుతోంది. అదొక్కటే చాలు, అతని ఔన్నత్యాన్ని చాటడానికి.

ఈ రీతిగా తయారై అతడు శిబిరం బయటికి వచ్చాడు. అక్కడే వేచివుంది అతని అవసాశ్వం—రుక్ష్. విశ్వాసపాత్రమైన జాగిలంలా అతణ్ణి అనుసరించి, గంభీరంగా వస్తోంది అదికూడా. తన నాయకునితో బాటు యీ అశ్వరాజం కీర్తి కూడా దశదిశలా మారుమ్రోగి పోయింది. యీ రుక్ష్‌ని రుస్తుం చాలా చిన్నతనంలోనే, తల్లి పొదుగులో పాలు తాగుతూండే వయస్సులోనే, సంపాదించి పెంచి తగిన శిక్షణ యిచ్చి అంతదాన్ని చేశాడు.

ఆ రుక్ష్ కూడా తగిన అలంకరణతోనే తన యజమాన్ని అనుసరిస్తోంది. బంగారు జలతారుతో నేసిన ఆకుపచ్చని ఉన్ని శాలువా కప్పుకొని, దానిమీద తళతళ మెరిసే జీనుతో—రాజలాంఛనంగా తయారైంది. యిరుప్రక్కలకూ క్రిందకంటా వ్యాపించిన ఆ శాలువా అంచులమీద చిత్రవిచిత్ర దృశ్యాలు చిత్రించబడి ఉన్నాయి.

ఈ విధంగా అనుయాయుడై, రుస్తుం పర్షియనులకు కనిపించాడు! అతణ్ణి గుర్తించిన పర్షియనులంతా ఆనందోత్సాహాలతో అఖండ స్వాగతం యిచ్చారు. కాని యింత స్వాగతాన్ని పుచ్చుకుని, తమ సవాలు అంగీకరించి వస్తున్న ఆ వీరు డెవ్వరో టార్టారులకు సుంతైనా తెలియదు.

రుస్తుం అంటే పర్షియనులకు ఎంతో ఇష్టం. అందులో యిప్పుడతణ్ణి మరింత ఆప్యాయంగా చూశారు వాళ్లు. మత్స్య సేకరణకై అగాధ జలాల్లోకి పోయిన, తన ప్రియుని రాకకోసం బిక్కుబిక్కు మంటూ ఆ తీరాన్నుంచి ఎదురుచూసే ప్రియురాలికి, అర్ధరాత్రి యెప్పుడో తన కష్టం పండించిన పంటతో, ఆర్ద్రదేహంతో, తిరిగి వచ్చిన ప్రియుడు ఎంత సంతోషదాయకుడౌతాడో రుస్తుం కూడా యిప్పుడా పర్షియనులకు అంత ఆనంద ప్రదాత అయ్యాడు.

## 3

పర్షియను సేనాని రుస్తుం, యిసుకమైదానం మధ్యగా నుంచుని, టార్టార్ శిబిరాలవైపు చూస్తున్నాడు. ఆ పక్కనుంచి, హోమన్ శిబిరంలో సకల సన్నద్ధుడై సొహరాబ్ కూడా యిటే వస్తున్నాడు.

కోతల రోజుల్లో కూలీలు చేను మధ్యగా కోసి, దారి చేసినప్పుడు యిరుపక్కలా పసిడి కంకులతో వంగిన వరిచేనూ, మధ్యగా గడ్డి పరకలూ అవీ వ్యాపించినట్టుగా ఉంది ఆ సేనావాహిని. ఇరుప్రక్కలా బల్లేలతో నుంచున్న సైనికులు మధ్యగా మెరిసిపోతున్న యిసుకతో.

ఆ వచ్చే యువకుణ్ణి పరకాయించి చూస్తున్నాడు రుస్తుం. ఎముకల్ని కొరికివేసే శీతాకాలంలో కొంకర్లు పోతున్న చేతులతో హాయ్యి రాజేస్తున్న దాసీదాన్ని పట్టు పరదాల సందునుంచి చూసి, ఆమెను గురించి ఆలోచించే భాగ్యవంతురాలిలా చూస్తున్నాడు; ఎంతమంది వీరాధివీరులతో కాదని, అంతదూరంనుంచి రుస్తుంను వెదుక్కుంటూ వచ్చిన ఆ సమున్నత దీర్ఘకాయుణ్ణి యువకుణ్ణి చాలాసేపూ పరీక్షగా చూసి, అత డెవరా అని ఆశ్చర్యపోతున్నాడు రుస్తుం.

ఆ యువకుడు మాడ్డానికి చాలా ముచ్చటగా, గారాబంగా పెరిగినవానిలా ఉన్నాడు. మహారాణి అంతఃపురోద్యానవనంలో గోముగా పెరిగి, అర్ధరాత్రి నిశ్శబ్దంలో పండు వెన్నెల కాంతిలో జివ్వుమనే జలోద్భవ యంత్రధ్వని కనుగుణంగా, తన చిన్నారి నీడను అందంగా ప్రదర్శించే పొడుగాటి, తిన్నని, నల్లటి సైప్రస్ చెట్టులా ఉన్నాడు ఆ యువకుడు. అతణ్ణి చూడగా చూడగా ఎందుకో రుస్తుం హృదయం, కృపామృతంతో నిండిపోయింది. అంచేత ఆ వచ్చేవాణ్ణి చేతితో పిలిచి—

“ఓ యువకా! స్వర్గధామం ఆనందోత్సాహాలతో నిండివుంటుంది; భూగర్భం, సుగ్భార శీతలంగా ఉంటుంది. కనక శీతల భూగర్భం కంటె సుందర స్వర్గధామమే వాంఛనీయం కదూ? ఇదిగో నన్ను చూడు. ఉన్నతకాయుణ్ణి. లోహకవచధారిని, పైగా అనుభవజ్ఞుణ్ణి. ఎన్నెన్నో రక్తప్లావిత రణరంగాల్లో, ఎందరెందరి శత్రువుల్లతోనో యుద్ధాలు చేశాను; ఒక రంగంలోనూ ఓడిపోలేదు; ఒక శత్రువునూ బ్రతకనీయలేదు. అంచేత సొహరాబ్! ఎందుకు మృత్యువును అనవసరంగా సమీపిస్తావు. ఆలోచించుకో. ఈ యుద్ధం మాని, టార్టార్ శిబిరం వదలి, నాతో యిరాన్ వచ్చేయి. నిన్ను నా కొడుకులా చూసుకుంటాను; నా తరఫున, నా ధ్వజం క్రింద యుద్ధాలు చేద్దువుగాని. నీబోటి మహావీర యువకులే లేరు యిరాన్‌లో!” అని ప్రశాంతంగా అన్నాడు.

సొహరాబ్ మేఘగర్జనంలాంటి ఆ కంఠధ్వని విని ఆ విగ్రహంవైపు ఒకసారి తేరిపారి చూశాడు. పూర్వకాలంలో ఎవరో నాయకుడు, దోపిడి గాండ్రవు భయోత్పాతం అయ్యేటట్టు, నిర్జనస్థలంలో నిర్మించిన విజయస్తంభంలా ఏకాంతంగా ఆ యిసుకమైదానం మీద నుంచుని ఉన్నాడు ఆ దీర్ఘకాయుడు. అప్పుడప్పుడే నెరుస్తున్న అతని శిరస్సును చూడగానే, సొహరాబ్ హృదయం ఆశాపూరితం అయింది. పరుగు పరుగునపోయి, అతనికి మోకరించి, అతని చేతులు పట్టుకుని ప్రాథేయపూర్వకంగా సొహరాబ్,

**రత్నపురుషవేషం**

బంగారు చేర్చబడినది. మేహము, విక్షాళ, అత్యుష్ణము, శుక్లనష్టము పాలు మాలిక కొల్లు తపులు, ఇతర నరములకు సంబంధించిన వ్యాధులు, మూత్రవ్యాధులు మొదలగు వానిని హరించి బలమును, కాంతిని ఇచ్చును. రెండు డబ్బాలు చాలును,

20 టా. డబ్బా రు. 3-12-0 వి పి 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీటాకీసు రోడ్డు-విజయవాడ-2

"మీ ఆత్మసాక్షిగా భగవంతునిమీద ఆనగా నిజం చెప్పండి. మీరు రుస్తుం కాదూ? నిజం చెప్పండి" అని అడిగాడు.

రుస్తుంను గూర్చి, అంతగా గుచ్చి గుచ్చి అడుగుతున్న మొకరించిన ఆ యువకునిమీద రుస్తుంకు తనని అనుమానం కలిగింది. తనలో తను యిలా ఆలోచించుకోవడం మొదలు పెట్టాడు.

"కొరా! యింతగా అడుగుతున్న యీ బంటకు యేమిటని ఈ క్లైశ్యం ఏమిటి ఉంటుంది? యీ టార్‌టార్ యువకులంతా యిలాగే వంచకులు అసత్య ప్రలాపులే! యిప్పుడు నేనే కనక నిజం దాచకుండా అతడడిగిన దానికి రుస్తుం యిక్కడే ఉన్నాడని చెప్పితే, యితడు ఎచ్చినా లోబడడు సరికదా, శత్రుసన్యం కూడా వదలిరాడు. కాని యేదోవిధంగా నన్ను పొగిడి, ఖడ్గ కవచాది ఆయుధ సత్కారాలు జరిపి యుద్ధం లేకుండా వెళ్ళిపోవచ్చును. తిరువాతి సమర్కండు వెళ్ళి ఒకనాటి రాజదర్బారులోని విందు సమయంలో "ఉభయ సైన్యాలు ఒకసారి ఆక్సను తీరంలో విడిసినప్పుడు, నేను చేసిన సవాలుకు శత్రుసైనికులనుంచి ఒక్క వీరుడూ రాలేకపోతే రుస్తుం వచ్చాడు. చివరికి, యుద్ధంలో సమాన వీరులకు తగినరీతిగా సత్కారాలు చేసుకున్నాం—అని ప్రగల్భం చెప్పుకుంటాడు. అదంతా నిజమని ఆ వీరులు నమ్మితే నాకూ నా మూలంగా యిరాని నాయకులకూ తీరని అవమానం కాదూ? ఎంత ఎత్తు వేశాడు యీ టక్కరివాడు."

అని ఆలోచించి వీన మోకాళ్ళను కౌగలించుకొన్న యువకుణ్ణి దూరాస్తూ కిటువుగా,

"ఛీ! ఛీ! ఎందుకు రుస్తుంను గురించి ఇప్పుడా ప్రస్తావన. నువ్వు చేసిన సవాలు అంగీకరించి, యిదిగో నే వచ్చా; నీ శక్తి సామర్థ్యాలు చూపించు. అంతేకాని—ఏంవీ? ఒక్కరి సుంతో తప్ప యింకెవరితో నూ యుద్ధం చెయ్యవా? తెలివితక్కువవాడా! మహా మహా వాళ్ళే, రుస్తుం ముఖం చూసే పరుగెత్తిపోతారు. కాని ఒకటిమాత్రం నిజం—ఆ రుస్తుమే, యిప్పుడిక్కడ నిజంగా వుంటే, యింక యుద్ధప్రసక్తే ఉండదు. సరే, రాదు గాయితేనేం, యిదిగో యిక్కడున్నాను నేను, కర్తవ్యం బాగా ఆలోచించుకో. ప్రతిజ్ఞ ఉపసంహరించుకుని లొంగిపోతావో, లేదా నీ ఎముకల్ని గాలి శుభ్రం చేసి, యీ ఆక్సను నది వరదల్లో కొట్టుకు పోవడానికే అంగీకరిస్తావో ఆలోచించుకో" అన్నాడు రుస్తుం.

అనుకోని, ఈ సంభాషణతో సొహరాబ్ చిన్నబుచ్చుకుని ఒక్కసారి లేచి నుంచున్నాడు. కళ్ళల్లో ఏదో ఒకవిధమైన కాంతి ప్రజ్వరిల్లగా,

"ఏంవీ మీరింత భయంకరులా? అయినా మాటలకు బెదిరిపోయే అమ్మాయిని కాదు లెండి నేను. కాని మీరు చెప్పినదాంట్లో ఒక్క విషయం మాత్రం యదార్థం. రుస్తుం కనక యిప్పుడిక్కడ ఉంటే యుద్ధప్రసక్తే ఉండేది కాదు. అయితే నేం అతడిప్పుడిక్కడ లేడుగా! సరే దానికేం లెండి. ఇంక కునసని మనం ప్రారంభిద్దాం! మీరు పెద్దలూ, అనుభవజ్ఞులూ అని నాకూ తెలుసు. అందుకని మీరే ముందు మొదలు పెట్టండి. నేనింకా బాలుణ్ణి. కాని జయాపజయాలు మాత్రం దైవాధీనాలు. మీ విజయంలో మీకెంత నమ్మకం ఉన్నా, అదే నిజం కాకపోవచ్చు. మనమంతా మహాసాగరంలో అదృశ్యతరంగాలమీద తేలి గాశ్యం. ఆ మహా కెరటం ఎప్పుడే ప్రక్కకి పడుతుందో ఎవరికీ తెలియదు. దాంతోబాటే మనమూ ఇటు ఒడ్డుకు చేరుకుంటామో, అటు అగాధ మృత్యుసాగర మధ్యంలోనికి పడిపోతామో చెప్పలేం! ఆ సమయంలో ఆ సంఘటన మాత్రమే దాన్ని తెలియజేస్తుంది" అని పలికాడు సొహరాబ్.

ఇద్దరూ మాటా కొంచెం వెనక్కి జరిగారు.

(సశేషం)


## జ్ఞప్తి ఉంచుకోవలసింది

★

ఆల్ప్సు పర్వతాల్లో పర్యటిస్తున్న ఒక ప్రయాణీకునికి స్థానిక పోరుడొకడు, పర్వతారోహణలో సలహా యిస్తూ యిలా అన్నాడు.

"ఇక్కడ మాత్రం పడకుండా జాగ్రత్తగా వుండాలి. చాలా ప్రమాదకరమైన ప్రదేశం. కానీ ఒకవేళ పడితే మాత్రం కుడి వైపుకు చూడ్డం మరచిపోకండి. అటు ప్రకృతి దృశ్యం అతి రమణీయంగా వుంటుంది."


బహిష్టు ఆగినదా?




ఎంతకాలంనుండి ఏ కారణంవల్ల నిలిచిపోయిన బహిష్టు వైనను దేవిపిల్సు తిరిగి అపాయంలేకుండ క్రమపరచును. ఇండియా గవర్నమెంటు (సి డి ఎల్/688) సెంట్రల్ డ్రగ్సు లేబొరేటరీ క్రింద రిజిష్టరుచేయబడినది. ఇది గ్యారంటీ ఔషధము. అనేక యోగ్యతాపత్రములు కలవు. నకలి మందులు వాడి మోసపోవద్దు. సాధారణ కేసులకు ఖరీదు రు. 8-8-0. నెలలుగా నిలిచిపోయిన కేసులకు రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకం.

సంతాన నిగ్రహం




స్పెక్ పిల్సు రిజిష్టర్డు నెం. 266, గ్యారంటీ ఔషధము. 12 రోజులు సేవించిన 6 సంవత్సరాల వరకు శాశ్వతంగా గర్భము కలుగదు. మామూలుగా బహిష్టుకు భంగం కలిగింపదు. ఇతర నకలి మందులు వాడి మోసపోవద్దు. అనేక యోగ్యతాపత్రములు కలవు. ఖరీదు రు. 12/-లు. వి. పి. పి. వేర్పు.

SEENU & Co., P. B. No. 1638 ( 8 ) Madras-1.

బ్రాంచీలు : సింగపూరు, కౌలాలంపూర్. ఏజంట్సు : సిలోన్, బెంగుళూరు.

ప్రాతినిధ్యంలేని తావులలో ఏజంట్లు కావలెను.

ప్రతి పట్టణములలోను స్టాకిస్టులు కావలెను